'విశ్వశాంతి '

రచన: శ్రీమాన్ అద్దంకి శ్రీరంగాచార్యులు

ఈ కవితలో అయిదు రంగాలు ఉన్నాయి.
దీనికే 'భాస్కర రాయబారం ' అని కూడా పేరు.
ఈ కవిత్వము లోని కథా సారాంశము ఈ విధముగా ఉంది.

ఇందు మొదటి రంగమున కొండశిఖరాన బంగరుగోళ మటుల నుదయించి తన తీక్షణ కిరణములతో కవిని నిద్రనుండి లేపినందుకు భానునిపై గినిసి తమతమ నవ్యనాగరికతా దర్పము, తనలోని సహజమగు అహంకార ముట్టిపడ భానును ఈసడించుచు ప్రసంగింప దొరకొనును. దానికి భానుడుగ్రుడై యతని అవివేకమును నిందించి యతని యజ్ఞానమును దొలగించె. కవి వినమ్రుడై భానుని నిష్కామకర్మ యోగమును నుతించి, విశ్వశాంతికి మార్గము జూపుడని తాను, వెన్నుని ప్రార్ధించిన యటుల దెల్పవలసినదని భానుని ప్రార్ధించును.
ద్వితీయ రంగములో, భానుడు వైకుంఠమున కరిగి, మానవుని వెతలను వెన్నునికి వివరించి, అతనితో, నేడు వికటాట్టహాసమొనర్చు రాక్షసత్వమును తొలగించు నుపాయము తెల్పుమని వేడుకొనును.
మూడవ రంగమున, లక్ష్మీదేవి వెన్నుని లోని విన్నదనము నారసి తత్కారణమడుగును. నాల్గవ రంగమున, చక్రపాణి వైకుంఠమున కొల్వు దీర్చి సకలదిక్పాలురను, దేవర్షి సిద్ధాదులను రావించి, అణ్వాది మారణాయుధముల వలన మానవ సమాజానికి ప్రాప్తించిన మహోపద్రవము నుగ్గడించి, మానవులో పెచ్చు పెరిగిన స్వార్ధమును వివరించి దీని నివారణోపాయములను వివరించవల్సిందిగా నందరినీ కోరును. అప్పుడు వారందరును దండముతో గాక హృదయపరివర్తనము ద్వారా సాధించవలెననియు, అట్టి పరివర్తన కల్గించగల సామర్ధ్యము బుద్ధిప్రబోధకుడగు సూర్యునికి కలదు గాన సూర్యుని ఐక్యరాజ్యసమితికి భగవత్సందేశమును విన్పించు దూతగ పంపుటకర్జమని ఐక్యకంఠమున విన్నవించిరి.
ఐదవ రంగములో భానుడు సభాభవనమున కు వచ్చి, కవిని లోనికి బంపి, భాస్కరుని ప్రతినిధిగా , భవత్సందేశము ఉపదేశించెను. సభ్యులందరూ, తమ అవివేకమెఱిగి, యుద్ధములు మాని, ఈశ్వరార్పణ బుద్ధితో కర్మలుసేయుచు, మానవత్వముతో మనగల మని మాట యీయ, సూర్యుడు, సందేశమున సఫలుడై దివికి మఱలును.

మొదటి రంగము:
(రవి, కవి సంభాషణ)

1. తే.గీ.
పగటివేళంత చెమటోడ్చి బడలి సడలి
కందగడ్డవలెను మోము కంది పోవ
ఆలుబిడ్డల గూడంగ నాతురపడు
కార్మికుని భాతి భానుండు కానుపించె|

2. తే.గీ.

"ఎవరు మీరు మీపుట్టుక లెట్టి" వనుచు
ఎవ్వరిచ్చిరోగద మీకు నిట్టిశక్తి
కట్టు కట్టినట్టుగ మీరు చుట్టు చుట్టి
అడుగుదప్పక నాట్యములాడు కళల.

3.తే గీ.

కార్యములకు నతడె మూలకారణుండు
అన్ని కర్మల జేయింప నతడె కర్త
కర్తలకు గర్త జగముల భర్త యతడు
అణువులో దాగి యాడించు నణువతండు.

4.తే.గీ.

రాత్రియనక పగలనక రంగులెగయు
విధుల నెరుపటలో మాకు విధముదెలియ
అక్కరకు రాని చిల్లర వాక్కులకును
అలిగి మేము సమ్మెలు సేయ నాటగట్టు.

5.తే.గీ.

యేడి సూర్యుండు? కనరాడు నే" డటంచు
చీకటులు జగమెల్లెడ జిమ్ముకొనియె
విలయ మారంభ మాయంచు వెఱుగు జెంది
పిల్లపాపల జంకల్ బెట్టుకొనుచు.
(రవి చెప్తాడు)

6. తే.గీ.

మొన్న మొన్ననె కొందరు మిన్నుకెగసి
చందమామను చెరబట్ట సాహసించి
తిర్గివచ్చిన సంగతి తెలియు నాకు
దాడి నామీద జేసిన దారిలోనె

7. మాడిపోకుండ నిండ్లకు మరలగలరె
లేదు మెదడును నాడులు లేవతంచు
చవట సన్యాసి భానుండు చవట యంచు
చాటుచుంటివి నీవన్ని చోటులందు.

8. సర్వజగతిని ప్రేమైకసరణి గల్గి
కల్సిమెలసి తిరుగుచును కరుణగల్గి
అహము మమతలు విడనాడు నతడుసుమ్మ
కష్టసుఖముల సమతను గల్గియుండు.

9. ఎదుట తప్పులు మన్నించి నెవడు వాడె
నిజముగా భక్తవరుడన నిలను బరగు
వాడు నాకతి ప్రియుడగు పార్థ యనుచు

పరమపురుషుడు గీతలో బలుకలేద?
( రవి, కవి మైత్రి)

10. అర్ఘ్యములు నాతనికి భక్తినంద జేసి
సన్నుతింతుము వాసిని మిన్నుముట్ట
అనుచు భావించి మిగులగ నంటి వినయ
మొప్ప పద్మభాంధవునితో ముదమొలర్ప.

(కవి రవిని రాయబారము జరుపుటకు విన్నపము)

11. కష్టమునకు దగు ఫలము గలుగజేయు
సాధనములున్న జగముల శాంతిగలుగు
సర్వరంగములందును శాంతిగలుగు
మార్గములు మాకు జూపుము మనువు మనుచు
విన్నవింపుము మా గోడు వెన్నునకును
నెఱపు నీ రాయబారము నేర్పుమీర.

రెండవ రంగము.
( రవి , నారాయణునికి , కవి చెప్పిన విషయాలు గురించి
విన్నవించును)

12. మారణయుధముల పెక్కు మల్చినారు
అస్త్రశస్త్రముల్ మోటాయె నవనియందు
నిద్రలోనున్న ప్రాణులు నిద్రలోనె
భస్మమును జేయు "నాటము బాంబు" లిపుడు .

13. నేమిలాభము లేదయ్యె యిన్నిగలగ
నిలువనీడలేదచ్చోట నీతికిపుడు
నీతులెన్నియొ చెప్పితి గీతయందు
ధర్మశాస్త్రముల్ వినిచితి ధర్మనుచు.

14. నేను సల్పిన కృషియంత నీటగలిసె
బుగ్గిపాలైన పన్నీరు బోలె నకట!
వారిపతనము జూడంగ బాధగల్గు
చెప్పిచూడుము నీవైన యొప్పుమీర.

(మూడవ రంగము)
(లక్ష్మి , నారాయణునికి సలహా)

15. యుద్ధకాండలు మంకింక వద్దటంచు
చెప్పితిని యోగమార్గము లొప్పుగాను
మంచిమాటలు మనుజుల మార్చ దల్చి
ఎవరి విధులను వారికి వివరమొప్ప.

16. సంధిపొసగంగ జేసిన శాంతిగల్గు

బ్రహ్మరుద్రాదులకు వార్త బంపవలయు
పదితలలు పన్ను పథకము ఫలమునిచ్చు
అంచు సలహానొసంగె నాయాదిలక్ష్మి.

(నాల్గవ రంగము)
(వైకుంఠ మంటపము)

17. ఆయుధము బట్టి ఛేదింప నలపిగాదు
దహనమందదు మంటలో దగులుకొనిన
తడపనేరదు సీరము దాని దగిలి
ఎంత గాలిపీచిన నది యెండిపోదు.

18. పిలయతాండవ మొనరింప వెఱవడతదు
అణువు ంకదాని భేధించి యదరిపడును
ఆయుధము లేక నయమున నణచవలయు
మంచిగాచెప్పి వానిని మలచవలయు.

19. చేయుమంగనె జగములు జేసినాను
మంచిచెడుగులు వానిలో మల్చినాను
మంచిసిపుడువా! చెడుగది మించిపోయె
చెడుగును మలచి మంచిగా జేయవలయు.

20. సీకతడు ముద్దుబిడ్డడు సీరజాక్ష!
ఈగ వాలసీయవు గద నెన్నడైన
మానవుసిపైన నొకస్సరి మాటకైన
ఏకు మేకయె కటకటా! ఏమిగతియొ.

21. కాని యీనాడు నా కన్నుగప్పి వారు
కోట్లక్లదిగ ధన్మును కూడబెట్టి
పరుల బరిమార్చ బూనిరి పాపమంక
సమరభావంబు లోకాన సమయజేయ.

22. పరమపురుషడ నేనంచు పరగనుందు
నన్ను పురుషోత్తమునిగ సన్నుతింత్రు
నాదు సిజతత్వ మెఱిగియు నన్నుగొలుచు
నతడు సంపూర్ణభక్తితో నలరునెపూడు.

23. పరము జేరును వారలు తిరిగిరారు
పదిలమగుచోటగు సతతము నాదునెలవు
వాదమును మాని నాదగు పదముబట్టి
సకలధర్మములను పీడి శరణువేడి.

24. ఫలము నాక్ర్పణము జేసి భక్తితోడ
నన్నె శరణము జొచ్చియు నమ్మకొనిన
నెట్టి పాపములను మిమ్ము ముట్టనీక

మీ ప్రపత్తికిన్ మెచ్చియే మీకునిత్తు.

25. మోక్ష సామ్రాజ్య పదమును ముదము మీర
శోకముల వీడి మీరిక సుఖము గనగ
అదియె నాతుది మాటగా ననగవలయు
పోయి రమ్మిక భాస్కరా! పొందుగాను.

(ఐదవ రంగము)
(ఐక్యరాజ్యసమితికి భాస్కర రాయబారము)

26. అహము మమకారములు రెండు నంటియుండ
ఆశయములు సాధనకపి యడ్డుతగులు
చేయవల్సిన పనులకు చేటువచ్చు
చెల్లియో చెల్లకో తమకు చేయుచున్న.

27. జాతి మత కుల జాడ్య సంకుచిత మతుల
బాంబులు వేయ జగములు భస్మమగుచు
మంటలెగెసెను పైకుంఠ మంటపముల
అలుక యన్నదెరుగునట్టి యాత్మభవుడు

28. నీతిలేకున్న నపియన్ని నేలగూలు
యమనియమాలు పిడచిన నసలు మీకు
సంఘజీవన మిలలోన సాగగలద!
ధర్మమే నీతి, నీతియే ధర్మ మిలను.

29. ఆస్తికతను మించిన గొప్ప యాస్తిలేదు
భక్తిగలిగిన మీకది రక్తినొసగు
సోదరత్వమనుచు మీరు సాదరమున
పీధులందున ప్రకటింత్రు పెన్నుపిఱచి.

30. కన్నతండ్రి యెవరో మీరు కనగలేక
తండ్రి యుండినగద మఱి తనయులుంద్రు
అతనిగుర్తింపుకే జనులరుచుచున్న
సోదరత్వము మీలోన శూన్యమగును.

31. యెండలో నెండి చీకులై బెండులగును
యెట్టియాఛాదనలు లేక గుట్టులేక
గాలి పీచిన సిధుల రాలిపదును
మట్టి గొట్టుకొనుచు నప్పి యట్టిండ.

32. చూచుచుందురు జాలితో, చూడలేక
అంత యపరాధమును జేయ సుంతయేని
పాడికాదయ్య మీకది వేడుకగున?
ఆరుబయట పిగ్రహముల నారబెట్ట.

33. నాయకులకెల్ల సిలలోన నాయకుడగు
నాదిదేవుని మూర్తిని నాలయముల
భక్తితో సిల్పి పూజింప ముక్తిదొరకు
భావములు గోచరించును భవ్యమైన.

34. కాలవాతావరణగతి గలుగుచుండు
రంగుభేధాలు పెక్కులు రంగములను
ఎల్ల మానవులొకటంచు నెంచుడయ్య
కలహములు మాని మీరంత కలిసిమెలసి.

35. మనుజజాతికే యుద్ధము పెనుతుఫాను
మానవలు మంచినేపెంచు మనీషగల్గి
అడవిజంతువు లట్టుగ నఱచుకొనుచు
పచ్చిమాంసము దినకండి కచ్చిరేగి.

36. విశ్వజనహిత మాశించి వినుడు మీరు
యుద్ధములు మాని యిటుపైని యుండుడయ్య
కంటికిన్ రెప్పవలె మిమ్ము గాచుకొఱకు
వెన్నునిప్పుడే నేబోయి వేడుకొందు.

37. అన్నిటిని నొకటిగజేసి యంటియున్న
పరమపురుషుని పదములబట్టి విడక
మీరు మెలగిన వాంఛితాల్ తీరునెపుడు
ముందుకు పదుడు చూడుడు ముందు చూపు
వెనుక చీకటి ముందుగ వెలుగులిండు
మీదు సుపథంబు శాంతికి మీదు కట్టు
అనుచు భానుండు నటనుండి యరిగె దివికి.

శాంతిః శాంతిః శాంతిః
సర్వం శ్రీకృష్ణార్పణమస్తు!

23/01/2006